aglasem.com

FOR AP CLASS 10 PREPARATION

AP SSC Model Paper 2027 Telugu Second Language - Model Paper 1

EXAM	YEAR	TYPE	SUBJECT
AP Class 10	2027	Sample Paper	Telugu

BLUE PRINT & MODEL PAPERS OF SSC PUBLIC EXAMINATIONS FOR THE ACADEMIC YEAR 2026-27

BY THE DIRECTOR OF GOVERNMENT EXAMINATIONS (SSC BOARD), A.P.

09T

S.S.C. EXAMINATION - Second Language

(Second Language - TELUGU)

BLUE PRINT FOR MODEL PAPER - 2026 - 2027

Subject : COMPOSITE TELUGU **Max. Marks :** 70 **Time :** 3 hrs. 15 min.

I. విద్యా ప్రమాణాలు- భారత్వ పట్టిక

క్ర.సం.	విద్యా సామర్థ్యాలు	మార్కులు	శాతము
1.	అవగాహన	60	60%
2.	సున్నితత్వం	20	20%
3.	సృజనాత్మకత	20	20%
	మొత్తం	**100**	**100%**

II. పాఠ్యభారత్వ పట్టిక / విషయరూప భారత్వ పట్టిక

క్ర.సం.	పాఠ్యాంశాలు / విషయం	మార్కులు	శాతము
1.	పద్యభాగం	24	24%
2.	గద్యభాగం	31	29%
3.	ఉపవాచకం	10	22%
4.	భాషాంశాలు	20	20%
5.	భాషాంశాలు	15	15%
	మొత్తం	**100**	**100%**

III. ప్రశ్నానురూప భారత్వ పట్టిక

క్ర.సం.	ప్రశ్నరూపం	ప్రశ్నల సంఖ్య	మార్కులు	శాతము
1.	వ్యాసరూప ప్రశ్నలు	2 × 10 = 20	20	20%
	〃 〃	2 × 5 = 10	10	10%
2.	లఘు ప్రశ్నలు	5 × 2 = 10	10	10%
3.	అతిలఘు ప్రశ్నలు	9 × 5 = 45	45	45%
4.	లక్ష్యాత్మక ప్రశ్నలు	15	15	15%
	మొత్తం	**33**	**100**	**100%**

IV. ప్రశ్నల కఠినస్థాయి విశ్లేషణ భారత్వ పట్టిక

క్ర.సం.	విద్యా ప్రమాణాలు	మార్కులు	శాతము
1.	కఠినం	20	20%
2.	సాధారణం	45	45%
3.	సులభం	35	35%
	మొత్తం	**100**	**100%**

V. 10వ తరగతి - ద్వితీయభాష - తెలుగు బ్లూప్రింట్ (పరీక్ష పథకం)

క్ర.సం.	పాఠ్యాంశాలు	అవగాహన 6 మార్కులు				సున్నితత్వం 20 మార్కులు		సృజనాత్మకత 20 మార్కులు		మొత్తం				
		వ్యాస	లఘు	అతి లఘు	లక్ష్య	వ్యాస	అతి లఘు	వ్యాస	లఘు	వ్యాస	లఘు	అతి లఘు	లక్ష్య	ప్రశ్నల సంఖ్య
1.	పద్యభాగం	2(5)				$(5)^1$	2^2			$(5)^4$	$(2)^2$			14 4
2.	గద్యభాగం	2(5)				$(5)^1$	2^2			5^3	2^3			21 6
3.	ఉపవాచకం	2(5)								5^2				10 2
4.	కవిపరిచయం	2(5)								5^2				10 2
5.	అపరిచితం	2(5)								5^2				10 2
6.	వ్యాసాలు							$(10)^2$		$(10)^2$				20 2
7.	భాషాంశాలు			15						15				15 15
	మొత్తం	**45**		**15**		**10**	**10**	**20**		**90**	**10**			**100** **33**

మొత్తం ప్రశ్నల సంఖ్య = 33

VI. ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక - తెలుగు ప్రథమభాష

క్ర.సం.	విద్యా సామర్థ్యాలు	ప్ర.సం.	ప్రశ్నల రూపం	మార్కులు		ప్రశ్నల స్వభావం
I.	అవగాహన	1.	పరిచిత గద్యం - ప్రశ్నలు(అంతర్గత ఎంపిక ఉంది.	5 మా॥	వ్యాసరూపం	గద్య పాఠ్యాంశాలలోని ముఖ్యమైన పంక్తులను ఇవ్వాలి. సరైన జవాబు బ్రాకెట్‌లో గుర్తించాలి.
		2.	పరిచిత పద్యం - ప్రశ్నలు	5 మా॥	వ్యాసరూపం	పద్యపాఠములలోని ఆటవెలది తేటగీతి, కందపద్యాలను మాత్రమే ఇవ్వాలి. సరైన జవాబులు గుర్తించి రాయండి.
		3.	పరిచిత గద్యం	5 మా॥	వ్యాసరూపం	గద్య పాఠ్యాంగాలకు ముఖ్యమైన పంక్తులను ఇవ్వాలి. జవాబులు గుర్తించి బ్రాకెట్‌లో రాయుము.
		4.	అపరిచిత గద్యం	5 మా॥	వ్యాసరూపం	అపరిచిత పాఠ్యాంశాలలో ముఖ్యమైన పంక్తులు ఇవ్వాలి. బ్రాకెట్‌లో సరైన సమాధానాలు చూపించారు.
		5.	అపరిచిత పద్యం	5 మా॥	వ్యాసరూపం	అపరిచిత పద్యాలలో ఆటవెలది, తేటగీతి పద్యాలు మాత్రమే ఇవ్వాలి.
		6.	కవిపరిచయం	5 మా॥	వ్యాసరూపం	ప్రాచీన కవుల గురించి రాయాలి. సరైన సమాధానాలు బ్రాకెట్‌లో రాయుము.
		7.	రచయిత పరిచయం	5 మా॥	వ్యాసరూపం	ఆధునిక కవుల గురించి ఇవ్వాలి లేరు ఏ కవుల గురించి అయినా సరే. ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానం రాయాలి.
		8,9	ఉపవాచకం	10 మా॥	వ్యాసరూపం	ఉపవాచకములోని ముఖ్యమైన అంశాలను పేరాగ్రాఫ్‌లో ఇచ్చి సరైన సమాధానాలు రాయాలి. అంతర్గత ఎంపిక ఉంటుంది.
II.	సున్నితత్వం	10,14	ప్రశ్నలు	10 మా॥	లఘు ప్రశ్నలు	పద్య, గద్య భాగం నుండి ప్రశ్నలు ఇవ్వబడును. 2 మార్కులు.
		15.	విషయాత్మకం అంతర్గత ఎంపిక ఉంది.	5 మా॥	వ్యాసరూపం	పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి.
		16.	విషయాత్మకం అంతర్గత ఎంపిక ఉంది.	5 మా॥	వ్యాసరూపం	గద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి.

క్ర.సం.	విద్యా సామర్థ్యాలు	ప్ర.సం.	ప్రశ్నల రూపం	మార్కులు		ప్రశ్నల స్వభావం
III.	సృజనాత్మక	17.	సృజనాత్మక ప్రశ్న అంతర్గత ఎంపిక ఉంది.	10 మా॥	వ్యాసరూపం	లేఖ రాయాలి.
		18.	సృజనాత్మక ప్రశ్న అంతర్గత ఎంపిక ఉంది.	10 మా॥	వ్యాసరూపం	వ్యాసం రాయాలి.
IV	అవగాహన భాషాంశాలు	19.	అర్థం గుర్తించడం రాయడం.	1 మా॥	అతిలఘు రూపం	పాఠ్యాంశం చివర, పదబిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి.
		20.	కాలాలు	1 మా॥	అతిలఘు రూపం	భూత, భవిష్యత్, వర్తమాన కాలాలు మాత్రమే ఇవ్వాలి.
		21.	వాక్యబేధాలు	1 మా॥	అతిలఘు రూపం	పాఠ్యాశంలోని వాక్యభేదాలు మాత్రమే ఇవ్వాలి.
		22.	పర్యాయపదం	1 మా॥	అతిలఘు రూపం	పాఠ్యాశంలోని వాక్యభేదాలు మాత్రమే ఇవ్వాలి.
		23.	ప్రకృతి-వికృతి	2 మా॥	అతిలఘు రూపం	పుస్తకములో ఉన్న పాఠాలలోనివి మాత్రమే ఇవ్వాలి.
		24.	బాషా భాగాలు	1 మా॥	అతిలఘు రూపం	పుస్తకములో ఉన్న పాఠాలలోనివి మాత్రమే ఇవ్వాలి.
		25.	పురుషలు	1 మా॥	అతిలఘు రూపం	పుస్తకములో ఉన్న పాఠాలలోనివి మాత్రమే ఇవ్వాలి.
		26.	వ్యుత్పత్యర్థాలు	1 మా॥	అతిలఘు రూపం	పుస్తకములో చివరి ఉన్నవి మాత్రమే ఇవ్వాలి.
		27.	అలంకారాలు	1 మా॥	అతిలఘు రూపం	పాఠ్యభాగంలో ఉన్నవి మాత్రమే ఇవ్వాలి.
		28.	విభక్తులు	1 మా॥	అతిలఘు రూపం	పాఠ్యభాగంలో ఉన్నవి మాత్రమే ఇవ్వాలి.
		29.	పదవిచ్ఛేదన	1 మా॥	అతిలఘు రూపం	పాఠ్యభాగంలో ఉన్నవి మాత్రమే ఇవ్వాలి.
		30.	సమాసాలు	1 మా॥	అతిలఘు రూపం	పుస్తకములో ఉన్నవి మాత్రమే ఇవ్వాలి.
		31.	సంధులను కలిపి రాయుట	1 మా॥	అతిలఘు రూపం	పుస్తకములో ఉన్నవి మాత్రమే ఇవ్వాలి.
		32.	వ్యతిరేకపదాలు	1 మా॥	అతిలఘు రూపం	పుస్తకములో ఉన్నవి మాత్రమే ఇవ్వాలి.
		33.	వచనరూపాలు	1 మా॥	అతిలఘు రూపం	పుస్తకములో ఉన్నవి మాత్రమే ఇవ్వాలి.

BLUE PRINT & MODEL PAPERS OF SSC PUBLIC EXAMINATIONS FOR THE ACADEMIC YEAR 2026-27
BY THE DIRECTOR OF GOVERNMENT EXAMINATIONS (SSC BOARD), A.P.

09T

MODEL PAPER-I
TELUGU
SECOND LANGUAGE

సమయం : 3 గం. 15 ని॥ **గరిష్ఠ మార్కులు : 100**

సూచనలు :

1. *ప్రశ్నపత్రంలో నాలుగు విభాగాలు ఉంటాయి.*
2. *ప్రశ్న పత్రం చదువుకోవడానికి 15 ని.లు, జవాబులు రాయడానికి గం॥ 3.00 సమయం ఉంటుంది.*
3. *ప్రశ్నలన్నింటికీ సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.*
4. *సమాధానాలు గుండ్రంగా స్పష్టంగా రాయాలి.*

విభాగం-I (60 మార్కులు)

1. ఈ కింది పరిచిత గద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. **5 మా.**

ఇంద్రియ వాంఛలను తీరడానికి శ్రమించే వారికి దుఃఖము ప్రాప్తిస్తుంది. విషయసుఖాల ఆలోచనలోనే విచారం ఆరంభం అవుతుంది. నెయ్యి పడేకొద్దీ అగ్ని ప్రజ్వలిస్తూనే ఉంటుంది. యుద్ధంలో విజయం పుణ్యాత్ములకే లభిస్తుంది. భోగతృష్ణ దుర్యోధనుడికి చాలా ఎక్కువ. దుర్యోధనుడు దుర్బుద్ధితో పాండవుల సర్వసంపదలను అపహరించాడు. విద్వాంసుడైన విదురుడు చెప్పే మంచి మాటలను వినడు.

ప్రశ్నలు :

అ) భోగతృష్ణ ఎవరికి చాలా ఎక్కువ? 2మా

ఆ) నెయ్యి పడే కొద్దీ ప్రజ్వలించేది ఏది ? 1మా ( )

అ) అగ్ని ఆ) నీరు ఇ) పాలు ఈ) బురద

ఇ) దుర్యోధనుడు ఏ బుద్ధితో పాండవుల సంపదలు అపహరించాడు ? 1మా ( )

అ) మంచిబుద్ధి ఆ) దుర్బుద్ధి ఇ) సంపద ఈ) శాంతం

ఈ) యుద్ధంలో విజయం ఎవరికి లభిస్తుంది ? 1మా ( )

అ) పుణ్యాత్ములకు ఆ) పాపాత్ములకు ఇ) అహంకారికి ఈ) రాక్షసులకు

2. కింది పరిచిత పద్యాన్ని చదివి, అడిగిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5 మా.

అతిధిజనంబుల భక్తిన్

సతతముఁ బూజించి యుచితసత్కారములు

న్నతి నడుపు సజ్జనులు శా

శ్వతకీర్తులు ధరణి బడయ జాలుదు రనఘా !

ప్రశ్నలు :

అ) ఎవరిని భక్తితో పూజించాలి ? 2 మా

ఆ) భూమిమీద ఎవరు శాశ్వత కీర్తిని పొందుతారు ? 1మా ( )

అ) సజ్జనులు ఆ) దుర్జనులు ఇ) దొంగలు ఈ) ఖైదీలు

ఇ) "సజ్జనులు" వ్యతిరేకపదం గురించి వ్రాయండి ? 1మా ( )

అ) సజ్జనులు ఆ) దుర్జనులు ఇ) పాపులు ఈ) వృద్ధులు

ఈ) పై పద్యంలోని సంబోధనా వాచక పదం గుర్తించి వ్రాయండి. 1మా ( )

అ) అపఘా ఆ) వివరా ఇ) తనగ ఈ) శనగ

3. ఈ క్రింది పేరాను చదివి, ప్రశ్నలకు అడిగి విధంగా సమాధానాలు వ్రాయండి. 5 మా.

అమితమైన ధనాశ కలవారు పరువు ప్రతిష్ఠల కంటే ఏదో విధంగా డబ్బు సంపాందించడానికే ప్రాధాన్యం ఇస్తారు. సంపాదించిన ధనాన్ని వేయి అబద్దాలు పలికైనా కాపాడుకోవాలని చూస్తారు. తలలు మార్చయినా, మాటలు చెప్పయినా, కొల్లగొట్టి అయినా డబ్బులు సంపాదించి చూస్తారు. అవసరమనుకుంటే డబ్బు కోసం తను కుటుంబాన్ని కూడా దూరం చేసుకుంటారు. చివరకు ప్రాణాలనైనా వదులుకోవడానికి ఇష్టపడతారు. కాని డబ్బును వదులుకోవడానికి కష్టపడరా.

ప్రశ్నలు:

అ) "ఇష్టము" దీనికి వ్యతిరేకపదం వ్రాయండి. 2 మా

ఆ) "డబ్బు" అనే పదానికి బహువచనరూపం గుర్తించి వ్రాయండి. 1మా ( )

అ) డబ్బులు ఆ) చేట ఇ) ఆట ఈ) మాట

ఇ) పరువు ప్రతిష్టలు ఇది ఏ సమాస పదమో గుర్తించి వ్రాయండి. 1మా ( )

అ) ద్వంద్వ సమాసం ఆ) ద్విగు సమాసం

ఇ) కర్మధారయసమాసం ఈ) బహువ్రీహి సమాసం

aglasem.com For more Question Papers, Sample Papers, Notes & Syllabus visit aglasem.com

ఈ) "ధనాశ" – ఈ పదాన్ని విడదీసి వ్రాయండి. 1మా ( )

అ) దనా + శ ఆ) ధన + ఆశ ఇ) ధనము + ఆశ ఈ) ధన + ఆశము

4. ఈ క్రింది అపరిచిత గద్యం చదివి, ప్రశ్నలకు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 5 మా.

సమాజంలో మతం అంతర్భాగం. మన సమాజంలో ఎన్నో మతాలు ఉన్నాయి. ఏ మతమైనా అందరికీ ప్రయోజనాన్ని చేకూర్చే సిద్ధాంతాలనే కలిగి ఉంటుంది. ఇతరుల మతం కంటే తమ మతం గొప్పదని చెప్పుకునేవారు అవివేకులు వీరు తమ స్వార్థానికే ఇతరుల మతాలను దూషించుటకు ప్రయత్నిస్తారు. సర్వమతాలను సమానంగా భావించి మంచిని స్వీకరించువారే ఉత్తములు.

ప్రశ్నలు:

అ) అన్ని మతాలను సమానంగా భావించే వారిని ఏమంటారు ? 2 మా

ఆ) సమాజంలో ఏది అంతర్భాగంగా ఉంది.. 1మా ( )

అ) కీర్తి ఆ) మతం ఇ) నరకం ఈ) కష్టం

ఇ) తమ మతమే గొప్పదని చెప్పుకునే వారు ఎవరు ? 1మా ( )

అ) తెలివగలవారు ఆ) దరిద్రులు ఇ) అవివేకులు ఈ) శత్రువులు

ఈ) మతం సిద్ధాంతాలు ఎవరికి ప్రయోజనం చేకూర్చుతుంది ? 1మా ( )

అ) అందరికీ ఆ) కొందరికీ ఇ) తనవారికీ ఈ) పరులకు

5. ఈ క్రింది పద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాన్ని గుర్తించి రాయండి. 5 మా.

ఆత్మశుద్ధి లేని యాచారమదియేల ?

భాండశుద్ధిలేని పాకమేల ?

చిత్తశుద్ధి లేని శివపూజ లేలరా ?

విశ్వదాభిరామ ! వినురవేమ ?

ప్రశ్నలు :

అ) ఆచారమునకు ఏ శుద్ధి అవసరమా ? 2 మా

ఆ) పాకమునకు ఏ శుద్ధి అవసరం ! 1మా ( )

అ) ఆత్మశుద్ధి ఆ) భాండశుద్ధి ఇ) పరశుద్ధి ఈ) చిత్తశుద్ధి

aglasem.com For more Question Papers, Sample Papers, Notes & Syllabus visit aglasem.com

ఇ) శివపూజకు ఏ శుద్ధి అవసరము 1మా ( )

అ) లక్ష్యశుద్ధి ఆ) బాంధశుద్ధి ఇ) చిత్తశుద్ధి ఈ) ఆత్మబుద్ధి

ఈ) ఈ పద్యం ఏశతకంలోనిది ? 1మా ( )

అ) దాశరధీ శతకం ఆ) సుమతీ శతకం

ఇ) భాస్కరశతకం ఈ) వేమన శతకం

6. ఈ క్రింది కవిపరిచయాన్ని చదవండి, అడిగిన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి. 5 మా.

17వ శతాబ్దానికి చెందిన తరిగొండ వెంగమాంబ తిరుపతికి పశ్చిమాన 100కి.మీ దూరంలో ఉన్న తరిగొండ గ్రామవాసి. తరిగొండ వెంగమాంబ సనాతన సంప్రదాయ కుటుంబానికి చెందిన స్త్రీ అయినప్పటికీ సాంఘిక దురాచారాంపైన తిరుగుబాటు చేసింది. శ్రీవేంకటేశ్వరస్వామికి పరమభక్తురాలై జీవితమంతా స్వామి సన్నిధిలోనే గడిపింది. చెంచునాటకం, భక్తిగీతసుధాలహరి, శ్రీవేంకటేశ్వరమహత్యం, తరిగొండ నృసింహశతకం, రమాపరిణయం, భాగవతం (ద్విపద) మొదలయిన గ్రంథాలను రచించి స్వామికి అర్పించింది.

ప్రశ్నలు :

అ) తరిగొండ వెంగమాంబ ఎవరి భక్తురాలు ..... 2మా

ఆ) నృసింహ శతకం రచన చేసింది ఎవరు .....

ఇ) తరిగొండ వెంగమాంబ ఏ శతాబ్దికి చెందిన కవియిత్రి .....

ఈ) సంప్రదాయ కుటుంబానికి చెందిన కవియిత్రి ఎవరు .....

ఉ) తరిగొండ వెంగమాంబ ఏ స్వామికి తన గ్రంథాలు అర్పించింది. .....

7. ఈ క్రింది గద్యంలోని ఖాళీలను వాటి రచయిత పరిచయం ఆధారంగా పూరించింది. 5× 1 = 5 మా.

ఆధునిక కాలంలో భారతాన్ని రచించినవాళ్ళు ఎందరో ఉన్నారు. వారిలో ఉషశ్రీ ప్రత్యేక కోవకు చెందినవారు. కథ చెప్పటంలో ఆయన..... వేరు. ఈయన రచించిన..... ఆకాశవాణిలో ధారావాహికగా ప్రసారములు అశేషపాఠకుల ఆదరణను చూరగొన్నది. ఈయన పూర్తిపేరు ..... ఈయన .....జిల్లా ఆలమూరులో జన్మించారు. .....వచనంలో రచించారు. ప్రవచనాలు చేశారు.

8. ఈ కింది గద్యం చదివి, ప్రశ్నలకు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 5 మా.

అక్కన్న మాదన్నల సూచన మేరకు తానాషా గోపన్నను భద్రాచలంలో తహసీలుదారుగా నియమించాడు. ఆయన తన బాధ్యతలను చక్కగా నిర్వహిస్తూ, రామచంద్రునికి సేవలు చేస్తూండేవారు. ఎంతో భక్తితో రామకోటి రాస్తుండేవాడు. ఒకసారి రామకోటి పూర్తిచేసిన శుభసమయంలో అన్న సమారాధాన కార్యక్రమం ఏర్పాటు చేశాడు. వంటవాళ్ళు ఎవరి పనుల్లో వాళ్ళు నిమగ్నమై ఉన్నారు. ఇంతలో వంటవాళ్ళు తవ్విన అన్నపుగంజి గుంటలో పడి

గోపన్న కుమారుడు మరణించాడు.

ప్రశ్నలు:

అ) అక్కన్న మాదన్నల సూచన మేరకు తానాషా గోపన్నను దేనికి నియమించారు ? 2 మా

ఆ) ఎవరి పనుల్లో వారు నిమగ్నమైనది ఎవరు ? 1మా ( )

అ) వంటవాళ్ళు ఆ) చేనేతవాళ్ళు ఇ) బొమ్మలవాళ్ళు ఈ) ఈతగాళ్ళు

ఇ) అన్న సమారాధానం కార్యక్రమాలు ఎప్పుడు పూర్తి చేశారు ? 1మా ( )

అ) పూజలు తర్వాత ఆ) అన్న సమారాధాన తర్వాత

ఇ) ఆటలు తర్వాత ఈ) రామకోటి పూర్తిచేశాక

ఈ) అన్నపుగంజి గుంటలో పడి ఎవరు మరణించారు ? 1మా ( )

అ) గోపన్న కుమారుడు ఆ) బుద్ధుని కుమారుడు

ఇ) ఎవ్వరు కాదు ఈ) తాత

9. ఈ క్రింది పేరాను చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 5 మా.

ఎం.ఎస్ సుబ్బులక్ష్మీ చిన్నవయసులోనే తన సంగీతాన్ని భక్తితత్వానికి అంకితం చేసింది. ఎం.ఎస్. సుబ్బులక్ష్మీ సేవాసదనం, శకుంతలై, సావిత్రి, మీరా అనే నాలుగు చిత్రాల్లో నటించింది. కల్కి తమిళ వారపత్రిక ఆర్థిక సహాయం కోసం ఆమె సావిత్రి సినిమాలో నారదుడి పాత్ర పోషించింది. ఆ పత్రికను సదాశివం ప్రారంభించాడు. సదాసివమ్ నిర్మాణంలోని మీరా చిత్రం పెద్ద హిట్ అయ్యింది.

ప్రశ్నలు:

అ) ఎం.ఎస్. సుబ్బలక్ష్మీ సంగీతాన్ని దేనికి అంకితం చేసింది ? 2 మా

ఆ) ఎం.ఎస్. సుబ్బలక్ష్మీ నటించిన సినిమా పేరు చెప్పండి ? 1మా ( )

అ) శకుంతలై ఆ) బాబి ఇ) గీతం ఈ) పాప

ఇ) సావిత్రి సినిమాలో ఏ పాత్ర పోషించింది ? 1మా ( )

అ) నారదుడు ఆ) భీముడు ఇ) కుంతి ఈ) సీత

ఈ) సదాసివన్ నిర్మాణంలో హిట్ అయిన సినిమా పేరేమిటి ? 1మా ( )

అ) మీర ఆ) అంజి ఇ) సీమ ఈ) ఈగ

aglasem.com For more Question Papers, Sample Papers, Notes & Syllabus visit aglasem.com

విభాగం-II (36 మార్కులు)

సున్నితత్వం

అ) క్రింది లఘు ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో జవాబులు రాయండి. **5 × 2 = 10 మా.**

10. తల్లి దైవంతో సమానం దీన్ని మీరెలా సమర్థిస్తారు ?

11. మాటతిరుగు లేనివారు ఎవరు ? ఎందుకట్లా అని ఉంటారు.

12. ధర్మరాజు యుద్ధం గురించి తన అభిప్రాయాలను ఏమని చెప్పాడు ?

13. రాయబారిగా వెళ్ళే వారికి ఉండాల్సిన లక్షణాలు ఏమి ?

14. క్రయపత్రం అంటే ఏమిటి ? ఏ సందర్భాల్లో దీన్ని ఉపయోగిస్తారు ?

ఈ క్రింది ప్రశ్నలకు 10 వాక్యాలు మించకుండా జవాబులు రాయండి. **1 × 5 = 5 మా.**

15. మనిషీ ! మనిషీ ! కవిత సారాంశాన్ని రాయండి.

(లేదా)

నవోదయం పాఠ్యభాగ సారాంశం రాయండి.

ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పదివాక్యాలలో సమాధానం రాయండి.

16. రాతి బసవడు (రామాచార్లు), చెక్క బసవడు (సుబ్రహ్మణ్యం) జీవితాలు మారిపోవడానికి కారణాలు ఏమిటి ? వారి నుండి విద్యార్థులు గ్రహించాల్సిన విషయాలు ఏవి ?

(లేదా)

కన్నకూతురితో సమానంగా జోసెఫ్‌కన్నన్‌ను చూడడానికి కారణం ఏమిటి ?

విభాగం-III (20 మార్కులు)

సృజనాత్మకత

17. ఈ క్రింది లేఖల్లో ఏదైనా ఒక లేఖకు సమాధానం వ్రాయండి. **1 × 10 = 10 మా.**

చదువులో వెనుకబడిన మిత్రునికి నిరుత్సాహపడకూడదని ప్రోత్సహిస్తూ ఒక లేఖ వ్రాయండి.

(లేదా)

మీ అన్నయ్య వివాహ నిమిత్తం మూడురోజులు సెలవు కోరుతూ ప్రధానోపాధ్యాయునకు ఒక లేఖ వ్రాయండి.

18. ఈ క్రింది వ్యాసాల్లో ఏదైనా ఒక వ్యాసమునకు పదివాక్యాలు తగ్గకుండా సమాధానం వ్రాయండి.

1 × 10 = 10 మా.

మీకు నచ్చిన పండుగ గురించి వ్రాయండి.

(లేదా)

మొక్కల పెంపకం గురించి వ్రాయండి.

విభాగం-IV (15 మార్కులు)

I. ఈ క్రింది అడిగిన ప్రశ్నలకు అడిగిన విధంగా సరైన సమాధానాన్ని గుర్తించి రాయండి.

1 × 15 = 15 మా.

19. హరి సతి పేరు రమ (గీతగీసిన పదానికి అర్థాన్ని గుర్తించి వ్రాయండి) ( )

అ) భార్య ఆ) అక్క ఇ) చెల్లి

20. చదువుపై వాంఛ ఉంది. (గీత గీసిన పదానికి పర్యాయపదాన్ని గుర్తించి వ్రాయండి) ( )

అ) కోరిక ఆ) తీరిక ఇ) బడలిక

21. ధర్మం తప్పక ఆచరించాలి. (గీత గీసిన పదానికి వికృతి పదం గుర్తించి వ్రాయండి) ( )

అ) దమ్మం ఆ) దెమ్మం ఇ) దొమ్మం

22. లలిత ఓగిరం తింది. (గీత గీసిన పదానికి ప్రకృతి పదం గుర్తించి వ్రాయండి) ( )

అ) ఆవారం ఆ) ఆహారం ఇ) అలారం

23. ఫణము కలది. (అనే వుత్పత్యర్థం గల పదాన్ని గుర్తించి వ్రాయండి) ( )

అ) ఫణి ఆ) నక్క ఇ) కక్కు

24. మానవులకు ఆకలిదప్పులు సహజం (గీత గీసిన పదం ఏ సమాసపదమో గుర్తించి వ్రాయండి) ( )

అ) ద్వంద్వ సమాసం ఆ) ద్విగు సమాసం ఇ) బహువ్రిహీ సమానం

25. క్లేశాలు + అన్నీ (ఈ పదాలను కలిపి రాయండి) ( )

అ) క్లేశాలున్నీ ఆ) క్లేశాలన్నీ ఇ) క్లేశం అన్నీ

aglasem.com For more Question Papers, Sample Papers, Notes & Syllabus visit aglasem.com

26. రమ బొమ్మ వేసింది. (ఈ వాక్యంలో నామవాచక పదాన్ని గుర్తించి వ్రాయండి. ( )

అ) బొమ్మ ఆ) రమ ఇ) వేసింది

27. రవి పెన్ను కొన్నాడు. (గీత గీసిన పదానికి బహువచన రూపం గుర్తించి వ్రాయండి. ( )

అ) పెన్నులు ఆ) సిరా ఇ) ముల్లు

28. వారు ఆడుకొంటున్నారు. (ఈ వాక్యం ఏపురుష వాక్యమో గుర్తించి వ్రాయండి) ( )

అ) మధ్యమ పురుష ఆ) ప్రథమ పురుష ఇ) ఉత్తమపురుష

29. సీత రాముని యొక్క భార్య (గీత గీసిన పదం ఏ విభక్తి పదమో గుర్తించి వ్రాయండి) ( )

అ) షష్ఠీ ఆ) ప్రథమ ఇ) చతుర్థీ

30. రవి అన్నం తింటున్నాడు. (ఈ వాక్యం ఏ కాలానికి చెందినదో గుర్తించి వ్రాయండి) ( )

అ) వర్తమానకాలం ఆ) భూతకాలం ఇ) భవిష్యత్‌కాలం

31. మా పొలంలో బంగారం పండింది. (ఈ వాక్యం ఏ అలంకారానికి చెందినదో వ్రాయండి) ? ( )

అ) అతిశయోక్తి ఆ) ఉపమ ఇ) వృత్యనుప్రాస

32. మంచి బలగం కావాలి (గీత గీసిన పదానికి వ్యతిరేక పదం వ్రాయండి) ( )

అ) చెడు ఆ) కీర్తి ఇ) ఆనందం

33. మీరు ఆడవచ్చు. (ఈ వాక్య అర్థాన్ని బట్టి ఏ వాక్యమో గుర్తించి వ్రాయండి. ( )

అ) అనుమత్యర్థకవాక్యం ఆ) ప్రశ్నార్థకవాక్యం

ఇ) ఆశ్చర్యార్థక వాక్యం